నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 11, డిసెంబర్ 2023
పేజీలు: 04



# పాలకుర్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

## భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి ప్రజలకు రుణపడి ఉంటా..

## పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి




తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 10:

పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన మామిడాల యశస్విని రెడ్డి మొట్టమొదటిసారిగా తొర్రూర్ పట్టణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు నర్కూటి గజానంద్, తూనం రోజా ప్రభుదాస్‌ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో మిగతా 2లో..





# ఇది నా నియోజకవర్గ ప్రజల విజయం

- నా ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
- అచ్చంపేట అభివృద్ధి చేయడమే నా ఏకైక లక్ష్యం
- వలస వాదిని ఓట్లతో తగిన బుద్ధి చెప్పారు, ఇది మీ విజయం
- హాజీపూర్ చౌరస్తా నుండి అచ్చంపేట వరకు భారీ ర్యాలీ
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు ముంచు కృష్ణకు అడుగడుగునా బ్రహ్మరథం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 10:

ఈ గెలుపు నా అచ్చంపేట నియోజక వర్గ ప్రజలదే నని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ చౌరస్తా నుండి అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా మిగతా 2లో..

# మాజీ ఎమ్మెల్యే గువ్వల శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన కాంగ్రెస్ గుండాలు?



2లో..

# పాలకుర్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..



(మొదటిపేజీ తరువాయి..)

కలిసి యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నడు జరగని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్ని జిమ్మిక్కులు చేసినా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపే నిలిచారని, పాలకుర్తిలో నిరంకుశ,నియంతృత్వ పాలన అంతం అయిందని, ప్రజలకు విముక్తి లభించిందని,ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చిత్తు చిత్తుగా ఓడించారని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వస్తే తమ కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి అధికార అహంకారంతో భయభ్రాంతులకు గురి చేశాడని విమర్శించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనేక విధంగా ఇబ్బందులకు గురి చేశాడని,ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టాలని చూసినా,ఎన్నో రకాల ప్రలోభాలకు గురి చేసినా, డబ్బు, మద్యం ఎరజూపినా కూడా పాలకుర్తి ప్రజలు ఎర్రబెల్లికి సరైన గుణపాఠం చెప్పి పాలకుర్తి నుండి తరిమి కొట్టారని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందకుండా చేసి సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చిన ఎర్రబెల్లిని చిత్తు చిత్తుగా ఓడించారని, అరాచక పాలనకు అంతం చేసి ప్రజాపాలనకు పట్టం కట్టి మంచి పాలన చేసే కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తిలో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి ప్రజలకు,కాంగ్రెస్ కార్యకర్తలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డులు ప్రజలకు చెందే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, తొర్రూరు, పెద్దవంగర మండలాల అధ్యక్షుడు సుంచు సంతోష్, ముదసాని సురేష్,ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమండ్ల నరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,కాంగ్రెస్ జిల్లా నాయకులు పెదగాని సోమయ్య,కాందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్,తూనం శ్రావణ్ కుమార్,బాపురెడ్డి,బిక్షం గౌడ్,అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, యూత్ పట్టణ అధ్యక్షుడు బసలబోయిన మహేష్,కాంగ్రెస్ నాయకులు రాజేష్ యాదవ్,మల్లేశం గౌడ్,వెంకన్న యాదవ్,రామ్మూర్తి యాదవ్,తండా రవి, బండారి వెంకన్న,గాండ్ల సంజీవ, కుమార్ యాదవ్,మధు, సురేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది నా నియోజకవర్గ ప్రజల విజయం

(మొదటిపేజీ తరువాయి..)



కూడలి వరకు వందలాది మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అచ్చంపేట నియోజకవర్గం నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, ప్రజలు, వేలాదిగా హాజరై ఎమ్మెల్యే వంశీ కృష్ణకు అడుగున బ్రహ్మరథం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఇకనుండి ప్రజలు స్వేచ్ఛ వాయువులతో ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్ననీ తెలిపారు. వలసవాదులు నియంత పాలనకు చరమగీతం పాడిన అచ్చంపేట ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట క్యాంప్ ఆఫీసును ప్రజా దర్బార్ భవన్ గా మార్చుతాంమన్నారు. నా నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడికి స్వయంగా నేనే వస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్న సమస్యల పరిష్కారం కొరకై నిరంతరం 24 గంటలు మీకు అందుబాటులో ఉంటానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారి అచ్చంపేటకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ విజయోత్సవ ర్యాలీ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ప్రజలు అడుగడుగున పూలమాలతో స్వాగతిస్తూ, బ్రహ్మరథం పలుకుతూ భారీ ర్యాలీలు పాల్గొన్నారు. ఇకముందు ఎవరు భయపడే ప్రసక్తే లేదని స్వేచ్ఛగా, ఆనందంగా, ఉల్లాసంగా ఎవరి పని వాళ్లు చేసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందిపుచ్చుకోవాలన్నారు. నన్ను ఆదరించి మీ ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే గువ్వల శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన కాంగ్రెస్ గుండాలు?

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) -చారకొండ వెంకటేష్ డిసెంబర్ 10:

అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శిలాఫలకం ను కాంగ్రెస్ గుండాలు? ధ్వంసం చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. క్యాంప్ కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శిలాఫలకం ఉండడం పట్ల కొంతమంది ఒడిగట్టుకుని శిలాఫల కాన్ని పెద్ద పెద్ద రాతిబండతో ప్రజలు చూస్తుండగానే ముక్కలు ముక్కలుగా ధ్వంసం చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నేతలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వారం రోజులు కాక ముందే ఇలాంటి దాడులకు పూనుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి రాగానే ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడుతూ వ్యవహరిస్తూ ముందుకు ఎలా వెళ్తారని ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఐదు సంవత్సరాల్లో కాంగ్రెస్ సొల్లు ఎన్నెన్ని దుర్మార్గపు పోకడలు పోతారో అంతు పట్టడం లేదన్నారు. ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని కాంగ్రెస్ వాళ్లకు సవాలు విసిరారు. ఏదేమైనా ఉంటే సామరస్యంతో పరిష్కరించుకోవాలని ఇలాంటి వాటికి ప్రోత్సహించకుండా మంచి పరిపాలన అందించాలన్నారు. శిలాఫలకాలు ధ్వంసం చేయడం వల్ల మీ రాజకీయ అవినీతి ఏంటో అర్థమవుతుందన్నారు. ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో ప్రజలు అందరూ స్వేచ్ఛ భావంతో ముందుకు సాగే విధంగా పరిపాలన అందించాలన్నారు.

## ఎస్ఐ సతిష్ రెడ్డి దమనకాండకు సూర్య నాయక్ బలి

- అన్నదమ్ముల భూ వివాదంలో అత్యుత్సహం..
- ఎస్ఐ కొట్టడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ
- పోలీస్ స్టేషన్ నుండి పరారైన ఎస్సై
- దేవరకొండ ఏరియా ఆస్పత్రిలో మృతదేహం
- ఆసుపత్రి వద్ద కుటుంబం, బంధువుల ఆందోళన

ఉమ్మడి మహబూబ్ నగర్ (ప్రతినిధి-ఆర్.భరత్), నేటి ఫోకస్న్యూస్-డిసెంబర్ 10:



నల్లగొండ జిల్లా: అన్నదమ్ముల మధ్య ఏర్పడిన భూ వివాదంలో తల దూర్చిన ఓ ఎస్ఐ తమ్ముడి ఫిర్యాదుతో అన్నను విచక్షణా రహితంగా కొట్టడంతో మృతి చెందిన ఘటన ఆదివారం నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో కలకలం రేపింది.కుటుంబ సభ్యులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామ గ్రామపంచాయతీ పాలెం తాండలకు చెందిన సొంత అన్నదమ్ములు నేనావత్ సూర్య నాయాక్,నేనావత్ బీమాకు మధ్య భూ వివాదం నెలకొంది.ఈ విషయమై తమ్ముడు బీమా అన్న సూర్యా నాయక్ పై చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.దీనిని అదునుగా తీసుకున్న ఎస్ఐ సతీష్ రెడ్డి నేనావత్ సూర్య నాయక్ (60)ను పోలీస్ స్టేషన్‌కు రప్పించి విచారణ పేరుతో విచక్షణా రహితంగా కొట్టడంతో స్పృహ తప్పిపడిపోయాడు ,హడావుడిగా కుటుంబ సభ్యులు దేవరకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు. తమ్ముడు బీమా వద్ద భారీగా ముడుపులు తీసుకొని ఎస్ఐ సతీష్ రెడ్డి ఈ దారుణానికి పాల్పడ్డాడని, అందుకే చింతపల్లిలో ఉంటే పోలీస్ స్టేషన్ పై దాడికి దిగుతారనే నెపంతో దేవరకొండ ఆసుపత్రిలో మృతదేహాన్ని పెట్టి, కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా గేటుకి తాళం వేసి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని,కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ లోనే ఇంత దారుణానికి ఒడి గట్టి, కనీసం పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఫోన్ చేస్తే స్పందించే పరిస్థితి లేదని,పోలీసులు ప్రజలకు రక్షకులా భక్షకులా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ మ్యాటర్‌లో తలదూర్చి ఓ గిరిజన వృద్ధుడిని కొట్టి చంపిన ఎస్ఐని విధుల నుండి తొలగించి,కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ విషయం గురించి పూర్తి సమాచారం కోసం ప్రయత్నించగా ఎస్సై మరియు సీఐ అందుబాటులో లేకుండా పోయారు..